# యిర్మీయా 2వ అధ్యాయము

**1** మరియు యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను 2 -నీవు వెళ్లి యెరూషలేము
నివాసుల చెవులలో ఈ సమాచారము ప్రకటింపుము. యెహోవా సెలవిచ్చునదేమనగా -నీవు అరణ్యములోను,
విత్తనములు వేయదగనిదేశములోను, నన్ను వెంబడించుచు నీ యౌవనకాలములో నీవు చూపిన అనురాగమును
నీ వైవాహిక ప్రేమను నేను జ్ఞాపకము చేసికొనుచున్నాను. 3 అప్పుడు ఇశ్రాయేలు యెహోవాకు ప్రతిష్ఠితజనమును,
ఆయన రాబడికి ప్రథమ ఫలమును ఆయెను, ఆతని లయ పరచువారందరు శిక్షకు పాత్రులైరి, వారికి కీడు
సంభవించును; ఇదే యెహోవా వాక్కు 4 యాకోబు ఇంటివాలారా, ఇశ్రాయేలు ఇంటివారలారా, మీరందరు
యెహోవా వాక్కు వానుడి. 5 యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడు-నాయందు ఏ దుర్నీతి చూచి మీ పితరులు
వ్యర్థమైనదాని ననుసరించి, తాము వ్యర్థులగునట్లు నాయొద్దనుండి దూరముగా తొలగిపోయిరి? 6
ఐగుప్తుదేశములోనుండి మమ్మును రప్పించిన యెహోవా యెక్కడనున్నాడని అరణ్యములో అనగా, ఎడారులు,
గోతులుగల దేశములో అనావృష్టియు గాఢాంధకారమును కలిగి, యెవరును సంచారమైనను నివాసమైనను చేయని
దేశములో మమ్మును నడిపించిన యెహోవా యెక్కడ ఉన్నాడని జనులు అడుగుట లేదు. 7 దాని ఫలములను
శ్రేష్ఠపదార్థములమ తినునట్లు నేను ఫలవంతమైన దేశములోనికి మిమ్మును రప్పింపగా మీరు ప్రవేశించి, నా
దేశమును అపవిత్రపరచి నా స్వాస్థ్యమును హేయమైనదిగా చేసితిరి. 8 యెహోవా యెక్కడ ఉన్నాడని యాజకులడుగరు,
ధర్మశాస్త్రోపదేశకులు నన్నెరుగరు, ఏలికలును నామీద తిరుగుబాటు చేయుదురు. ప్రవక్తలు బయలుపేరట
ప్రవచనములు చెప్పుదురు, నిష్ప్రయోజనమైనవాటిని అనుసరింతుర 9 కావున నేనికమీదట మీతోను మీ
పిల్లల పిల్లలతోను వ్యాజ్యెమాడెదను ;ఇది యెహోవా వాక్కు 10 కిత్తీయుల ద్వీపములకు పోయి చూడుడి, కేదారునకు
రూతలను పంపి బాగుగా, విచారించి తెలిసికొనుడి. 11 మీలో జరిగిన ప్రకారము ఎక్కడనైనను
జరిగినదా?దైవత్వము లేని తమ దేవతలను ఏ జనమైనను ఎప్పుడైనను మార్చుకొనెనా? అయినను నా ప్రజలు
ప్రయోజనము లేనిదానకై తమ మహిమను మార్చుకొనిరి. 12 ఆకాశమా, దీనిబట్టి విస్మయపడుము, కంపించుము,
బొత్తిగా పాడై పొమ్ము ; ఇదే యెహోవా వాక్కు 13 నా జనులు రెండు నేరములు చేసియున్నారు, జీవజలములు
ఊటనైన నన్ను డిడిచి యున్నారు, తమకొరకు తొట్లను, అనగా బద్దలై నీళ్లు నిలువని తోట్లను
తొలిపించుకొనియున్నారు. 14 ఇశ్రాయేలు కొనబడిన దానుడా? యింటపుట్టిన దాసుడా?వాడు గాదా;అతడేల
దోపుడుసొమ్మాయెను? 15 కొదమ సింహములు వానిపైని బొబ్బలు పెట్టెను గర్జించెను, అవి అతని దేశముపాడుచేసెను,
అతని పట్టణములు నివాసులులేక పాడాయెను. 16 నోపు, తహపనేను అను పట్టణములవారు నీ నెత్తిని బద్దలు
చేసిరి 17 నీ దేవుడైన యెహోవా నిన్ను మార్గములో నడిపించుచుండడగా నీవు ఆయనను విసర్జించుట వలన నీకు
నీవే యీ బాధ కలుగజేసికొంటివి గదా. 18 నీవు షీహోరు నీళ్లు త్రాగుటకు ఐగుప్తు మార్గములో నీకేమి పనియున్నది?
యూఫ్రటీసునది నీళ్లు త్రాగుటకు అష్షూరు మార్గములో నీకేమి పని యున్నది? 19 నీ దేవుడైన యెహోవాను
విసర్జించుటయు, నీకు నా యెడల భయభక్తులు లేకుండుటయు, బాధకును శ్రమకును కారణమగునని నీవు

తెలిసికొను గ్రహించునట్లు నీ చెడుతనము నిన్నుశిక్షించును, నీవు చేసిన ద్రోహము నిన్ను గద్దించునని ప్రభువును సైన్యముల కధిపతయునగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. 20 పూర్వకాలమునుండి నేను నీ కాడిని విరుగగొట్టి నీ బంధకములను తెంపివేసితిని–నేను సేవచేయనిని చెప్పుచున్నావు; ఎత్తయిన ప్రతి క్రీడించుచున్నావు. 21 శ్రేష్ఠమైన ద్రాక్షావల్లివంటి దానిగా నేను నిన్ను నాటి తిని; కేవలము నిక్క మైన విత్తనమువలని చెట్టు వంటిదానిగా నిన్ను నాటితిని నాకు జాతిహీనపు ద్రాక్షాపల్లివలె నీ వెట్లు భ్రష్టసంతానమైతివి? 22 నీవు క్షారములో కడుగుకొనినను విస్తారమైన సబ్బు రాచుకొనినను నీ దోషము మరకవలె నాకు కనబడుచున్నది; ఇది ప్రభువగు యెహోవా వాక్కు 23 – నేను అపవిత్రత నొందినదానను కాను,బయలు దేవతల ననుసరించి పోవుదానను కాను అని నీవు ఎట్లనుకొందువు?లోయలో నీ మార్గమును చూడుము, నీవు చేసినదాని తెలిసికొనుము, నీవు త్రోవలలో ఇటు అటు తిరుగులాడు వడిగల ఒంటెవు, 24 అరణ్యమునకు అల వాటు పడిన అడవి గాడిదవు, అది దాని కిమాతురతవలన గాలి పీల్చును, కలిసికొనునప్పుడుదాని త్రిప్పగల వాడెవడు?దాని వెదకు గాడిదలలో ఏదియు అలసి 25 యుండదు, దాని మాసములో అది కనబడును. 25 జాగ్రత్తపడి నీ పాదములకు చెప్పులు తొడుగుకొనుము,నీ గొంతక దప్పిగొనకుండునట్లు జాగ్రత్తపడుము అని నేను చెప్పినను నీవు –ఆ మాట వ్యర్థము, వినను, అన్యులను మోహించితిని, వారి వెంబడి పోదునని చెప్పుచున్నావు. 26 దొరికిన దొంగ సిగ్గుపడునట్లు ఇశ్రాయేలు కుటుంబము వారు సిగ్గుపడుదురు–నీవు మా తండ్రివని మ్రానుతోను –నీవే నన్ను పుట్టించితివని రాతితోను చెప్పుచు, వారను వారి రాజులును వారి అధిపతులును వారి యాజకులును వారి ప్రవకత్తలును అవమానము నొందుదురు. 27 వారు నా తట్టు ముఖము త్రిప్పుకొనకు వీపునే త్రిప్పుకొనిరి; అయినను ఆపత్కాలములో –లేచి మమ్మును రక్షింపుమని వారు మనవి చేయుదురు. 28 నీకు నీవు చేసికొనిన దేవతలు ఎక్కడ నున్నవి?అవి నీ అపత్కాలములో–లేచి నిన్ను రక్షించునేమో; యూదా, నీ పట్టణము దేవతలన్నియే గదా. 29 మీరందరు నామీద తిరుగుబాటు చేసినవారు, నాతో ఎందుకు వారించుదురని యెహోవా అడుగుచున్నాడు. 30 నేను మీపిల్లలను హతముచేయుట వ్యర్థమే;వారు శిక్షకు లోబడరు; నాశనవాంఛగల సింహమువలె మీ ఖడ్గము ప్రవక్తలను సంహరించుచున్నది. 31 ఈ తరమువారలారా, యెహోవా సెలవిచ్చుమాట లక్ష్యపెట్టుడి–నేను ఇశ్రాయేలునకు అరణ్యమువలెనైతినా? గాఢాంధకార దేశమువలెనైతినా?మేము స్వేచ్ఛగా తిరుగులాడువార మైతిమి; ఇకను నీయొద్దకు రామని నా ప్రజలేల చెప్పుచున్నారు? 32 కన్యక తన అభరణములను మరచునా? పెండ్లికుమారి తన ఒడ్డాణమును మరచునా?నా ప్రజలు లెక్కలేనన్ని దినములు నన్ను మరచియున్నారు. 33 కామము తీర్చుకొనుటకై నీవెంతో ఉపాయముగా నటించుచున్నావు; అందువలన నీ కార్యములు చేయుటకుచెడుస్త్రీలకు నేర్పితివి గదా. 34 మరియు నిర్దోషులైన దీనుల ప్రాణరక్తము నీ బట్ట చెంగులమీద కనబడుచున్నది; కన్నములలోనే కాదు గాని నీ బట్ట లన్నిటిమీదను కనబడు చున్నది. 35 అయినను నీవు –నేను నిర్దోషిని, నిశ్చయముగా ఆయన కోపము నామీదనుండి తొలగిపోయెననిచెప్పుకొనుచున్నావు.ఇదిగో – పాపము చేయలేదని నీవు చెప్పిన దానిబట్టి నీతో నాకు వ్యాజ్యెము కలిగినది. 36 నీ మార్గము మార్చుకొనుటకు నీ వేల ఇటు అటు తిరుగులాడుచున్నావు? నీవు అష్షూరును ఆధారము చేసికొని సిగ్గుపడినట్లు ఐగుప్తును ఆధారము చేసికొని సిగ్గుపడెదవు. 37 చేతులు నెత్తిని బెట్టుకొని ఆ జనమునొద్దనుండి బయలు వెళ్లెదవు;యెహోవా నీ ఆశ్రయములను నిరాకరించుచున్నాడు. వాటివలన నీకు క్షేమము కలుగదు.

# Jeremiah 2

1Moreover the word of the LORD came to me, saying,

2Go and cry in the ears of Jerusalem, saying, Thus saith the LORD; I remember thee, the kindness of thy youth, the love of thine espousals, when thou wentest after me in the wilderness, in a land that was not sown.

3Israel was holiness unto the LORD, and the firstfruits of his increase: all that devour him shall offend; evil shall come upon them, saith the LORD.

4Hear ye the word of the LORD, O house of Jacob, and all the families of the house of Israel:

5Thus saith the LORD, What iniquity have your fathers found in me, that they are gone far from me, and have walked after vanity, and are become vain?

6Neither said they, Where is the LORD that brought us up out of the land of Egypt, that led us through the wilderness, through a land of deserts and of pits, through a land of drought, and of the shadow of death, through a land that no man passed through, and where no man dwelt?

7And I brought you into a plentiful country, to eat the fruit thereof and the goodness thereof; but when ye entered, ye defiled my land, and made mine heritage an abomination.

8The priests said not, Where is the LORD? and they that handle the law knew me not: the pastors also transgressed against me, and the prophets prophesied by Baal, and walked after things that do not profit.

9Wherefore I will yet plead with you, saith the LORD, and with your children's children will I plead.

10For pass over the isles of Chittim, and see; and send unto Kedar, and consider diligently, and see if there be such a thing.

11Hath a nation changed their gods, which are yet no gods? but my people have changed their glory for that which doth not profit.

12Be astonished, O ye heavens, at this, and be horribly afraid, be ye very desolate, saith the LORD.

13For my people have committed two evils; they have forsaken me the fountain of living waters, and hewed them out cisterns, broken cisterns, that can hold no water.

14Is Israel a servant? is he a homeborn slave? why is he spoiled?

15The young lions roared upon him, and yelled, and they made his land waste: his cities are burned without inhabitant.

16Also the children of Noph and Tahapanes have broken the crown of thy head.

[17]Hast thou not procured this unto thyself, in that thou hast forsaken the LORD thy God, when he led thee by the way?

[18]And now what hast thou to do in the way of Egypt, to drink the waters of Sihor? or what hast thou to do in the way of Assyria, to drink the waters of the river?

[19]Thine own wickedness shall correct thee, and thy backslidings shall reprove thee: know therefore and see that it is an evil thing and bitter, that thou hast forsaken the LORD thy God, and that my fear is not in thee, saith the Lord GOD of hosts.

[20]For of old time I have broken thy yoke, and burst thy bands; and thou saidst, I will not transgress; when upon every high hill and under every green tree thou wanderest, playing the harlot.

[21]Yet I had planted thee a noble vine, wholly a right seed: how then art thou turned into the degenerate plant of a strange vine unto me?

[22]For though thou wash thee with nitre, and take thee much soap, yet thine iniquity is marked before me, saith the Lord GOD.

[23]How canst thou say, I am not polluted, I have not gone after Baalim? see thy way in the valley, know what thou hast done: thou art a swift dromedary traversing her ways;

[24]A wild ass used to the wilderness, that snuffeth up the wind at her pleasure; in her occasion who can turn her away? all they that seek her will not weary themselves; in her month they shall find her.

[25]Withhold thy foot from being unshod, and thy throat from thirst: but thou saidst, There is no hope: no; for I have loved strangers, and after them will I go.

[26]As the thief is ashamed when he is found, so is the house of Israel ashamed; they, their kings, their princes, and their priests, and their prophets.

[27]Saying to a stock, Thou art my father; and to a stone, Thou hast brought me forth: for they have turned their back unto me, and not their face: but in the time of their trouble they will say, Arise, and save us.

[28]But where are thy gods that thou hast made thee? let them arise, if they can save thee in the time of thy trouble: for according to the number of thy cities are thy gods, O Judah.

[29]Wherefore will ye plead with me? ye all have transgressed against me, saith the LORD.

[30]In vain have I smitten your children; they received no correction: your own sword hath devoured your prophets, like a destroying lion.

[31]O generation, see ye the word of the LORD. Have I been a wilderness unto Israel? a land of darkness? wherefore say my people, We are lords; we will come no more unto thee?

[32]Can a maid forget her ornaments, or a bride her attire? yet my people have forgotten me days without number.

[33]Why trimmest thou thy way to seek love? therefore hast thou also taught the wicked ones thy ways.

[34]Also in thy skirts is found the blood of the souls of the poor innocents: I have not found it by secret search, but upon all these.

[35]Yet thou sayest, Because I am innocent, surely his anger shall turn from me. Behold, I will plead with thee, because thou sayest, I have not sinned.

[36]Why gaddest thou about so much to change thy way? thou also shalt be ashamed of Egypt, as thou wast ashamed of Assyria.

[37]Yea, thou shalt go forth from him, and thine hands upon thine head: for the LORD hath rejected thy confidences, and thou shalt not prosper in them.